క్లుప్తంగా

వైభవంగా అష్టాదళ పాదపద్మారాధన



శ్రీకాళికాంబకు అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించిన దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): స్థానిక గాంధీచౌక్‌లో వెలసిన శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాళికాంబ మూల విరాట్‌కు ఉదయాన్నే సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, నిమ్మ, వేప రసాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో అలంకరించి వివిధ రకాల పూలతో పూలంగి సేవ జరిపించారు. అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం అనంతరం 108 వెండి పుష్పాలతో అష్టాదళ పాదపద్మారాధన సేవ చేపట్టి మహా మంగళ హారతులు ఇచ్చారు. ఆలయం ఈవో లక్ష్మీనారాయణ, ఆరవేటి వాసు, విజయ్ కుమార్ తిమ్మయ్య, నరసింహ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ఉయ్యాలవాడ : మండలంలోని సుద్దమల్ల గ్రామ వలంటీర్లు లక్ష్మీకాంత్‌గౌడ్, రవీంద్రగౌడ్, ఓబులేస్, సుమతి, రేణుక, నాగమోహన్‌రెడ్డి, అనూష, దస్తగిరి తమ వ్యక్తిగత కారణాలతో మంగళవారం రాజీనామా చేశారు. ఆ పత్రాలను పంచాయతీ కార్యదర్శి మదనగోపాల్‌రెడ్డికి అందజేశారు.

నంద్యాల(అర్బన్): మండలంలోని కానాల, పాండురంగాపురం గ్రామాలకు చెందిన 41 మంది వలంటీర్లు మంగళవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. వలంటీర్లు ఆదిలక్ష్మి, సుంకన్నలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు రాజీనామాలు సమర్పించామని చెప్పారు.

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకటరాముడు ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన వెంకటకృష్ణయ్య అలియాస్ కిట్టు అనే వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ..ఇద్దరి మధ్య ఆర్థిక, కుటుంబపరమైన సమస్యల కారణంగా వాగ్వాదం నెలకొనగా వెంకటకృష్ణయ్య బాధితుడిని కులం పేరుతో దూషించి దాడి చేయడంతో వెంకటరాముడికి రక్త గాయాలయ్యాయని చెప్పారు.

రచయితలపై దాడి తగదు

నంద్యాల(న్యూటౌన్): కాకతీయ యూనివర్సిటీలో కవులు, రచయితలపై భౌతిక దాడిని ఖండించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రఫీ ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులకు అండగా పీడీఎస్‌యూ నిలబడుతుందన్నారు. దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తే తరువాతి పరిణామాలకు ఏబీవీపీ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

చిరు వ్యాపారులకు గొడుగుల అందజేత

నంద్యాల(వ్యవసాయం): ఎండ వేడిమిని తట్టుకునేలా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు దండె దస్తగిరి మాట్లాడుతూ రూ.45 వేల విలువజేసే 20 పెద్ద గొడుగులను మార్కెట్, బస్టాండ్, నూనెపల్లె, మున్సిపాలిటీ ప్రాంతాల్లో 20 మంది చిరువ్యాపారులకు అందజేశామని చెప్పారు. తమ సేవలకు మరింత విస్తృతం చేస్తామన్నారు. పీడీజీ చిన్నపురెడ్డి, మాలేపాటి రాజశేఖర్, మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, జయకృష్ణ, విజయశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

చాగలమర్రి: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, అలా కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్, ఎస్‌ఐ రమణయ్య అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని డి.వనిపెంట, జ్ఞానాపురం గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ దళాలతో కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఓటర్లను ప్రభావితం చేయటానికి ప్రయత్నించినా, ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది పాల్గొన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

గుండె పోటుతో వ్యక్తి మృతి

నంద్యాలటౌన్: స్థానిక సర్వజన ఆసుపత్రిలో గుండెపోటుతో పక్కీరయ్య (25) అనే యువకుడు మంగళవారం రాత్రి మృతి చెందాడు. వైద్యులు తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రం రుద్రవరం గ్రామానికి చెందిన పక్కీరయ్య ముక్కు సంబంధిత సమస్యతో సోమవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. మంగళవారం ఉదయం ఆపరేషన్ చేయగా రాత్రి గుండె పోటు రావటంతో అత్యవసర చికిత్స నిమిత్తం ఐసీయూకు తరలించగా.. కొంతసేపటికి మృతి చెందాడని వైద్యులు వివరించారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

జగనన్నతోనే రైతు రాజ్యం

- బాబు, కరువు కవలలు
- రోడ్‌షోలో ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల



పెద్దయమ్మనూరులో రోడ్‌షో నిర్వహిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ఉయ్యాలవాడ : రైతు రాజ్యం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా మళ్లీ గెలిపించుకుందామని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కరువు, చంద్రబాబు కవల పిల్లలని ఆయన అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు మళ్లీ తాండవిస్తుందని గుర్తుచేశారు. మంగళవారం మండలంలోని పెద్దయమ్మనూరు, ఆర్.జంబులదిన్నె, కాకరవాడ, ఒంటిద్దుపల్లె, బోడెమ్మనూరు, పుచ్చకాయలపల్లె, అల్లూరు, ఎస్.కొత్తపల్లె గ్రామాల్లో జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వారి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు తరలివచ్చి స్వాగతం పలికారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ 2004లో వైఎస్సార్ పాలనలో వరుణుడి ఆశీస్సులతో రెండు పంటలు పుష్కలంగా పండించుకున్నారని, మళ్లీ గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో రైతన్నలు సంతోషంగా ఉన్నారని, వారి సంక్షేమానికి తండ్రీ కొడుకులు చేసిన కృషిని వివరించారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రైతులకు సాగు నీరు అందించేందుకు 80 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువలను విస్తరించారన్నారు. బాబు మాయ మాటలతో మోసపోవద్దని, ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యేగా తమను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సింగిల్‌విడో అధ్యక్షులు పోచా వెంకటరెడ్డి, బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె మహేశ్వరరెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, గగ్గెర వెంకటేశ్వర్లు, గొల్ల జగదీశ్వరి, సర్పంచ్‌లు పల్లె గురుప్రసాద్‌రెడ్డి, మేకల ఓబులేస్, ప్రసాద్, రామమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చెన్నూరు భాస్కర్‌రెడ్డి, ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి కూలూరు రామక్రిష్ణారెడ్డి, సింగిరెడ్డి దస్తగిరిరెడ్డి, స్పోర్ట్ కమిటీ చైర్మన్ ముసాని శివానందరెడ్డి, నాయకులు కసాని ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంబటి ఈశ్వరయ్య, ఎర్రెడ్డి హుసేన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కొట్టాల భాస్కర్‌రెడ్డి, లాలమ్మగారి హుసేని, డాక్టర్ నాగేశ్వరరెడ్డి, పల్లె వెంకట సుబ్బారెడ్డి, ఈశ్వరరెడ్డి, పెద్దవీరారెడ్డి, వెంకటస్వామి రెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, మిట్టా నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

బాబు బూటకపు హామీలను జనం నమ్మరు



నంద్యాల 42వ వార్డు వాసులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

బొమ్మలసత్రం: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బూటకపు హామీలను జనాలు నమ్మరని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. నంద్యాల పట్టణంలోని 42వ వార్డులో కౌన్సిలర్ శిరీష, వార్డు ఇన్‌చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పారవి వార్డు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి భారీగా శిల్పా అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు తరలివచ్చారు. శిల్పా రవి మాట్లాడుతూ టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకులు చెప్పిన వారికే అందేవని, అదే జగనన్న పాలనలో కేవలం అర్హత ఆధారంగా మాత్రమే అందజేస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్లలో జగనన్న పాలనలో 42వ వార్డులో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా రూ.22.60 కోట్లు పంపిణీ చేసిందన్నారు. వార్డులో రూ. 70.50 లక్షలతో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణాలు చేపట్టామని, మరో రూ.39. 81 లక్షలతో పనులు చేస్తున్నామని వివరించారు. మళ్లీ సూపర్ సిక్స్ అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని వివరించారు. టీడీపీ అభ్యర్థి ఫరూక్ 21 ఏళ్ల పాటు అధికారంలో ఉండి నంద్యాలను అభివృద్ధి చేయలేక పోయారని మండిపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, కుమ్మరి రాముడు, తిరుపాలు, కోటి పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): ముస్లింల సంక్షేమం కోసం వైఎస్సార్ తెచ్చిన 4శాతం రిజర్వేషన్‌ను బీజేపీ రద్దు చేస్తామనడం దారుణమని, అటువంటి పార్టీతో పొత్తుతో వస్తున్న టీడీపీ, జనసేనలకు ఓటర్లు గుణపాఠం చెప్పాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మండలంలోని చాబోలు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి తనయుడు పోచా జనార్దన్‌రెడ్డితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, మదార్‌సా, తిమోతి, నాగనందిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, పాలమాబు, బాలహుసేన్, వేణుగోపాల్‌రెడ్డి, మధు గోపాల్‌రెడ్డి, విశాల్‌రెడ్డి, మహేష్, శ్రీనివాసులు, శివనారాయణ, నాగనందిరెడ్డి పాల్గొన్నారు.



శిల్పా రవిని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



చాబోలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవి

సంక్షేమపాలనకు మళ్లీ పట్టం కట్టండి



దొర్నిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న గంగుల

దొర్నిపాడు: ఐదేళ్లుగా అందించిన సంక్షేమపాలకు మళ్లీ ఓటేయాలని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రం దొర్నిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే బుర్రారెడ్డిపల్లెలోని ఇందిరా నగరంలో ప్రమీల, హేమలత సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరావు, శ్రీప్రతిప్రసాద్‌తో కలిసి ప్రచారం జెడ్పీటీసీ శకుంతల, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ చంద్రశేఖర్‌రెడ్డి, కాకర్ల మోహన్‌నాయుడు, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, సర్పంచులు సానికా దేవమణి, మాధవీలత, నాయకులు బత్తుల క్రిష్ణయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీరాములు, డీలర్ శివుడు, ప్రతాప్‌రెడ్డి, దాస్, విజయ్, చిన్నా, స్వాతి, బబిత, వినయ్, జోషి, బండారు శ్రీనివాసులు, బత్తుల రాజు, శాంతయ్య, చిన్నమద్దిలేటి, పల్లె శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వాహబ్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంతోషంగా జనం



ఇంటింటి ప్రచారంలో గంగుల సుదర్శన్‌రెడ్డి

ఆళ్లగడ్డ: జగనన్న అందజేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉందని, మరోసారి జగనన్నను సీఎం చేసుకునేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పాలసాగరం రోడ్డు, పాములు వీరయ్య వీధుల్లో ప్రచారం చేశారు.



కోటకందుకూరులో ప్రచారం చేస్తున్న గంగుల అవంతి దంపతులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు గంగుల అవంతి, సిద్దార్థ రెడ్డి కోరారు. మండలం కోటకందుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు. సర్పంచ్ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ దాదాపీర్, గ్రామ నాయకులు రామకృష్ణ, గోపాల్‌రెడ్డి, కొలిమిబాషా ఉన్నారు.



చిన్నవంగలిలో ఓటు అభ్యర్థిస్తున్న సిద్ధార్థరెడ్డి

చాగలమర్రి: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని సిద్దార్థరెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, రామగుర్విరెడ్డితో కలిసి జ్ఞానాపురం, చిన్నవంగలి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, దస్తగిరి, శేషు రమేష్, వెంకట్రామిరెడ్డి, వి.షరీఫ్, మౌళిబాష, దద్దనాల షరీఫ్, గోవిందయ్య, మహమ్మద్ సోహెల్, గణేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పగిడాల బాబు, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన బీజేపీ నాయకులతో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన 9వ వార్డు టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: పట్టణంలోని 10, 36వ వార్డులకు చెందిన బీజేపీ నాయకులు హర్షవర్ధన్ రాయల్, సాయికౌశిక్ రాయల్, నిఖిల్ రాయల్, శ్యామ్ సుందర్, వినోద్ కుమార్, శివ, భావేష్, వహీద్, బబ్లు, శ్యామ్‌తో పాటు 200 మంది యువకులు వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీలో చేరారు. అలాగే.. 9వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు అబ్దుల్లా, సలామ్, సమ్లాన్, పెద్ద షరీఫ్, మహబూబ్, హసన్, నెహ్మత్‌తో పాటు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు అమీర్‌బాషా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారందరికీ శిల్పా మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- దొర్నిపాడు: మండలకేంద్రానికి చెందిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సారమేకల బాలుయాదవ్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. కుమార్, కిరణ్, బాలాజీ, నాగరాజు, అంకన్న, పీఎం మధు, ప్రతాప్, గుర్రప్ప, పీఎం రవి, సారమేకల ఉసేని, సుబ్బరాయుడు, అక్కల కిట్టు, పీఎం మధన్, బాలు, అమడాల సుబ్బయ్యకు గంగుల ప్రభాకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన వారితో గంగుల ప్రభాకర్‌రెడ్డి

- శిరివెళ్ల: స్థానిక 7వ వార్డుకు చెందిన 53 మంది టీడీపీ వర్గీయులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆటో కలాం, మాబాషా, సద్దాంతో మరో 50 మంది పార్టీలో చేరారు. ఎంపీపీ నాయక్ వసీం, సయ్యద్ ఉశేని, రిటైర్డ్ ఏంఈఓ మహబూబ్ బాషా, దొర్నిపాటి ఇజాద్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులతో భూమా కిశోర్‌రెడ్డి

విస్తృత ప్రచారం

- బొమ్మలసత్రం: ఐదేళ్లుగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని శిల్పా నాగిని రవిసింగారెడ్డి కోరారు. పట్టణంలోని 1వ వార్డు హరిజనవాడలో మాజీ కౌన్సిలర్ కన్నమ్మ, ఇన్‌చార్జ్ మునయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా ఏర్పాటైన తర్వాత మెడికల్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, మహిళా జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాల, 8 ప్రాంతాల్లో పార్కులు, 5 ప్రాంతాల్లో అర్బన్‌హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారని వివరించారు. నంద్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే శిల్పా రవిని మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. బోడెన్న, ఎర్రన్న, తిమ్మరాజు, నాగస్వామి, నాగార్జున, మధుబాబు, శేఖర్ , సురేష్ పాల్గొన్నారు.



అక్కా.. శిల్పా రవిని మరోసారి గెలిపించాలంటున్న నాగిని రవిసింగారెడ్డి



చాపిరేవులలో ప్రచారం చేస్తున్న శిల్పారెడ్డి

- బొమ్మలసత్రం: గత ఐదేళ్లలో వచ్చిన పట్టణంలోని చోటుచేసుకున్న మార్పులు, అభివృద్ధిని ప్రజలు గమనించి ఓటు వేయాలని శిల్పా రెడ్డి కోరారు. పట్టణంలోని 21 వార్డులో రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇంత అభివృద్ధికి కారణమైన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా కొనసాగించుకుందామని ప్రజలను కోరారు. శేషగిరిరావు, వెంకటేష్, రాజారామ్, సుబ్బరాయుడు, నాగేశ్వరరావు, అంబయ్య, భాస్కర్, కాశీ, ఓబులేసు, మహేష్, బాలహుసేనయ్య గౌడ్, చిన్నోడు, దేవి, కనకమ్మ, లంక చిన్నమ్మ, రమణమ్మ, బాబుఖాన్, కాశీమ్, రహీమ్, శ్రీకర్, గోవిందు, ప్రదీప్, సురేంద్ర పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): మండలంలోని చాపిరేవుల గ్రామంలో శిల్పా రెడ్డి మంగళవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం చేశారు. సర్పంచ్ బోయరేవుల దేవి, నాయకులు మల్లికార్జునరెడ్డి, ప్రకాశం, విజయరాజు, ప్రదీప్, శివారెడ్డి, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

- రుద్రవరం: కుల మతాలు,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన జగనన్నను మళ్లీ గెలిపించేందుకు ప్రతి ఓటరు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, గంగుల సారికా రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో మంగళవారం ఉదయం, రెడ్డిపల్లె,తువ్వపల్లె,రామాపురం గ్రామాల్లో సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పుట్టా నన్న, శౌరి, నూక సంజీవరాయుడు, దారా బాలుడు, గంట చిన్న వెంకటేషం, ముద్దాసు నాగపుల్లయ్య,ఎద్దుల చిన్నబాబు,కొల్లం పుల్లయ్య,దేవగుడి జాకీర్, నంబర్‌వన్ వుశేని, లింగం బ్రహ్మయ్య, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, హరినారాయణ,భైరి శంకర్, మోహన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య ఉన్నారు.



రెడ్డిపల్లెలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మనోహర్‌రెడ్డి, సారిక

గాంధీజీ కల.. నెరవేరెను ఇలా!

- ప్రజలకు పాలన చేరువ చేసేందుకు సచివాలయ వ్యవస్థ అమలు
- గ్రామ/వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఊర్లోనే అందుతున్న 500కు పైగా ప్రభుత్వ సేవలు
- ప్రభుత్వ భవనాలు, ఉద్యోగులతో కళకళలాడుతున్న పల్లెలు
- ప్రజలకు తప్పిన అవస్థలు

పల్లె సీమలు దేశానికి పట్టుగొమ్మలు. గ్రామ స్వరాజ్యం సాధించాలనేది మహాత్మా గాంధీజీ కల. ఆయనను ఆదర్శంగా తీసుకుని గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేశారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రతి పంచాయతీలో 2వేల జనాభాకు ఒక సచివాలయం చొప్పున ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేశారు. వాటిల్లో 10–12 మంది ఉద్యోగులను నియమించి నూతన కార్యాలయ భవనాల్లో ఆధునిక వసతులు సమకూర్చారు. ప్రభుత్వ సేవలన్నీ ఊర్లోనే అందేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఐదు వందలకు పైగా ప్రభుత్వ సేవలందుతున్నాయి. గతంలో ప్రతి చిన్న పనికి మండల, నియోజకవర్గ కేంద్రాలకు తిరగలేక జనం పడిన ఇబ్బందులకు పరిష్కారం చూపింది నూతన వ్యవస్థ.

రుద్రవరం: ప్రభుత్వ సేవలు పొందాలంటే ఐదేళ్ల క్రితం వరకు అదో ప్రహసనం. చివరకు జనన, మరణ ధ్రువ పత్రాలు పొందడానికి కూడా వారాల తరబడి మండల కేంద్రాలకు తిరగాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చాక అలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా పోయింది. ఊర్లోనే పనులు చేసుకుంటూ, పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ సేవలన్నీ అందేలా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. వాటికి అనుబంధంగా వలంటీర్ వ్యవస్థను అమలు చేయడంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వలంటీర్లే దాదాపు పనులన్నీ చేసేలా చర్యలు చేపట్టారు. ఇక కార్యాలయాల ఏర్పాటుకు లక్షలాది రూపాలు వెచ్చించి నూతన భవనాలు నిర్మించారు. ఆధునిక వసతులు, ఉద్యోగులను నియమించడంతో ప్రస్తుతం పల్లెలు కార్యాలయాలతో కళకళలాడుతున్నాయి.

నాడు సేవలు ప్రహసనం..

రుద్రవరం మండలంలో 21 గ్రామ పంచాయతీలు 20 మజరా గ్రామాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వం వరకు ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి 12 పంచాయతీల్లో మాత్రమే కార్యాలయాలు ఉండేవి. అందులో ఒకే ఒక్క పంచాయతీ కార్యదర్శి ఉండేవారు. అది కూడా 21గ్రామ పంచాయతీలకు కలిపి పది మందికిలోపే కారదర్శులు ఉండేవారు. వారు ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియని పరిస్థితి. దీంతో ప్రజ లు వ్యయ ప్రయాసాలకోర్చి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడి గాపులు కాసేవారు.

ప్రస్తుతం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక జనాభా ప్రాతి పదికన మండలంలోని 21 గ్రామ పంచాయతీలను 16 గ్రామ సచివాలయాల పరిధిలోకి తీసుకొచ్చారు.ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలో దాదాపు రూ.కోటితో గ్రామ సచివాలయ భవనం ,రైతు భరోసా కేంద్రం ,హెల్త్ సంటర్ వంటివి నిర్మించారు. ఆయా భవనాల్లో నిత్యం 10 మంది ఉద్యోగులను అందుబాటులో ఉంచారు. ఈ లెక్కన మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో దాదాపు 160 మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయి. ప్రజల సమస్యలు తీర్చడంతో పాటు యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామ స్వరాజ్యాన్ని వికసింపజేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.

గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు

1.గ్రామ పంచాయతీ కార్యదర్శి	7.మహిళా పోలీస్
2.వెల్ఫేర్ అసిస్టెంట్	8.ఏఎన్‌ఎం
3.డిజిటల్ అసిస్టెంట్	9.వెటర్నరీ అసిస్టెంట్
4.ఇంజినీరింగ్ అసిస్టెంట్	10. జూనియర్ లైన్‌మెన్
5.వీఆర్వో	11.సర్వేయర్
6.విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్	12.ఫిషరీస్ అసిస్టెంట్



ఎల్లావత్తులలో నాటి గ్రామ పంచాయతీ కార్యాలయం



ఆలమూరులో నేటి గ్రామ సచివాలయం



ఎల్లావత్తుల గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు

యువతకు ఉద్యోగాలు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే యువతకు ఉద్యోగాలు లభించాయి. గ్రామ సచివాలయాల వ్యవస్థ తీసుకురావడంతో ఒక్కో గ్రామ సచివాలయంలో 10 నుంచి 12 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయి.గతంలో ఇలాంటి సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాం. మండల కేంద్రానికి వెళ్లకుండా ప్రజలకు స్థానికంగానే ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. – రహీం,ఆలమూరు

అవస్థలు తప్పాయి



ఐదేళ్ల కిందటి వరకు ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రానికి వెళ్లాలి. అక్కడ అధికారులు లేకుంటే వచ్చే వరకు నిరీక్షించినా.. వారు వచ్చిన తరువాత పట్టించకోకపోతే ఒకటికి రెండు సార్లు తిరిగేవాళ్లం. గ్రామాల నుంచి రావాలంటే బస్సు సౌకర్యాలు తక్కువ. ఇలా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు ఆ సమస్యేలేదు. సమస్యను వలంటీర్‌కు చెబితే వారే పనులు చేసి పెడుతున్నారు. దీంతో ప్రజలకు అవస్థలన్నీ తప్పాయి. – బాలయ్య, ముకుందాపురం